## మొక్కల సంరక్షణ అందరి బాధ్యత



దేశాయిపేట్‌లో ఎంపీడీవోతో కలిసి మొక్కలు నాటుతున్న ఆర్డీవో రాథోడ్ రమేశ్

బాన్సువాడ రూరల్, జూలై 19 : మొక్కలు నాటడంతోపాటు సంరక్షించడం అందరి బాధ్యత అని, ఇంటింటికీ మొక్కలు నాటి తెలంగాణ వనమహోత్సవం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆర్డీవో రాథోడ్ రమేశ్ సూచించారు. మండలంలోని దేశాయిపేట్ గ్రామంలో ఎంపీడీవో బషీరుద్దీన్, గ్రామస్తులతో కలిసి శుక్రవారం మొక్కలు నాటారు. గ్రామంలో నాటిన ప్రతి మొక్కను కాపాడాలని ఉపాధిహామీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో సత్యనారాయణరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి, క్షేత్రసహాయుడు పోచీరాం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**ఈత మొక్కల పెంపకంతో మంచి ఆదాయం ..**

ఎల్లారెడ్డి, జూలై 19: గ్రామాల్లో చెరువు గట్లపై ఈత మొక్కలు పెంచితే మంచి ఆదాయం వస్తుందని ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ షాకీర్ అహ్మద్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా మండలంలోని లక్ష్మాపూర్, కట్టకింది తండా, సబ్దల్‌పూర్ గ్రామాల్లోని చెరువు కట్టపై శుక్రవారం ఈత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో మొక్కలు నాటడానికి అవకాశాలు ఉన్నాయని, అవసరమైనన్ని ఈత మొక్కలను పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై గంగాధర్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి



సోమేశ్వర్‌లో మాట్లాడుతున్న న్యాయవాది లక్ష్మీనారాయణ మూర్తి

బాన్సువాడ రూరల్, జూలై 19 : రాజ్యాంగం ప్రజలకు కల్పించిన చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని న్యాయవాది, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణమూర్తి అన్నారు. మండలంలోని సోమేశ్వర్, దేశాయిపేట్ గ్రామాల్లో మండల న్యాయసేవా అధికార కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయ సేవా సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు ఉచితంగా న్యాయాన్ని, న్యాయ సలహాలు, మండల న్యాయ సేవా కమిటీ ద్వారా సేవలు అందించనున్నట్లు తెలిపారు. రైతులు మందులు కొనే సమయంలో తప్పని సరిగా రసీదులు పొందాలని సూచించారు. విత్తనాలు మొలకెత్తని సందర్భంలో వినియోగదారుల ఫోరం నుంచి నష్టపరిహారం పొందవచ్చని తెలిపారు. బాల్య వివాహాలు, చిన్న పిల్లలను పనులకు పంపడం నేరమని అన్నారు. అనంతరం వివిధ రకాల చట్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. న్యాయవాదులు ఖలీల్, మొగులయ్య, ఆనంద్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు నర్సింహులు, రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లక్షలు వెచ్చించారు.. లక్షణంగా వదిలేశారు

- నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లు
- పట్టించుకోని అధికారులు
- అవస్థలు పడుతున్న జనం




బాన్సువాడ ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్లే రహదారిపై నిర్మించి తాళాలు వేసి మూసి ఉంచిన మరుగుదొడ్లు




కల్కి చెరువు (మినీ ట్యాంకు బండ్) ప్రాంతంలో నిర్మించి తాళాలు వేసిఉంచిన మరుగుదొడ్లు

బాన్సువాడ, జూలై 19 : బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ప్రధాన రహదారిపై, కల్కి చెరువు (మినీ ట్యాంకు బండ్ ) వద్ద స్వచ్ఛ సర్వేక్షణ్-2023.. 2.0లో భాగంగా నిర్మించిన మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ పథకం స్వచ్ఛసర్వేక్షణ్‌లో సుమారు రూ.10 నుంచి 20 లక్షలు ఖర్చు చేసి మరుగుదొడ్లను నిర్మించారు. వీటిని కొద్ది రోజులు మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉంచి తర్వాత తాళాలు వేశారు. అలాగే పట్టణంలోని కల్కి చెరువు సమీపం, వార సంత, బస్టాండ్ వద్ద నిర్మించిన మరుగుదొడ్ల తాళాలు తీసి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. నిత్యం వేలాది మంది ఇతరాత్ర పనులపై బాన్సువాడకు వస్తుంటారు. అధికారులు స్పందించి మరుగుదొడ్లకు వేసిన తాళాలు తీస్తే అత్యవసర సమయంలో ఉపయోగపడుతాయని ప్రజలు అంటున్నారు.

## కుట్టుమిషన్ కేంద్రం సందర్శన

బాన్సువాడ రూరల్, జూలై 19 : బాన్సువాడ మండలంలోని దేశాయిపేట్ గ్రామంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ కేంద్రాన్ని ఆర్డీవో, మండల ప్రత్యేకాధికారి రాథోడ్ రమేశ్ శుక్రవారం సందర్శించారు. మహిళలు కుడుతున్న పాఠశాల విద్యార్థుల స్కూల్ యూనిఫామ్ దుస్తువులను పరిశీలించారు. స్కూల్ యూనిఫాం దుస్తువులను సకాలంలో విద్యార్థులకు అందించేలా మహిళలు సహకరించాలని అన్నారు. మహిళా సంఘం సభ్యులతో ఆయన మాట్లాడారు. ఆయన వెంట ఎంపీడీవో బషీరుద్దీన్, ఎంపీవో సత్యనారాయణరెడ్డి, మహిళా సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు.



యూనిఫామ్స్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో రాథోడ్ రమేశ్

## బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి

దోమకొండ, జూలై 19 : మండల కేంద్రంలో బైక్ ర్యాలీని శనివారం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం తెలిపారు. రైతులకు రుణమాఫీ చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో లింగుపల్లి గ్రామం నుంచి బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు రుణమాఫీపై సంబురాలు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అనంతరెడ్డి, నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు.

# 'రుణమాఫీ' సంబురాలు

గాంధారి/లింగంపేట/మద్నూర్/మాచారెడ్డి, జూలై 19: మండల కేంద్రాలతోపాటు గ్రామాల్లో రైతు రుణమాఫీ సంబురాలు శుక్రవారం రెండో రోజూ కొనసాగాయి. గాంధారి, లింగంపేటలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చిత్ర పటాలకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు క్షీరాభిషేకం చేశారు. లింగంపేటలో పార్టీ కార్యాలయం నుంచి సాయిబాబా ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కామారెడ్డి, ఎల్లారెడ్డి రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మద్నూర్, జుక్కల్‌లో నిర్వహించిన రైతు రుణమాఫీ సంబురాల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి నిర్వహించిన ఎడ్లబండ్లపై ఊరేగింపులో పాల్గొన్నారు. మాచారెడ్డి, పాల్వంచ, బీబీపేట్ మండలాల్లో రుణామాఫీపై ఏర్పాటు చేసిన సంబురాల్లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొన్నారు. మాచారెడ్డి, పాల్వంచ మండల కేంద్రాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు.

**నేడు భిక్కనూరుకు మంత్రి జూపల్లి రాక**

భిక్కనూరు, జూలై 19 : మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రుణమాఫీ సంబురాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్ పాల్గొంటారని మండల వ్యవసాయాధికారిణి రాధారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.



గజ్యానాయక్‌తండా రైతువేదికలో నిర్వహించిన సంబురాల్లో మాట్లాడుతున్న షబ్బీర్‌అలీ



జుక్కల్‌లో ఎడ్లబండిపై వస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు



గాంధారిలో మాట్లాడుతున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

## 'అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట'పై అవగాహన

బీబీపేట్, జూలై 19 : అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని మాందాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ టీచర్లు ఇంటింటికీ తిరుగుతూ పిల్లల అడ్మిషన్, ప్రీస్కూల్ సిలబస్, వర్క్‌బుక్స్, పిల్లల అసెస్‌మెంట్ కార్డులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించినట్లు అంగన్‌వాడీ టీచర్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతి

భిక్కనూరు, జూలై 19 : ముదిరాజ్‌ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో శివప్రసాద్‌కు ముదిరాజ్ సంఘ సభ్యులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ముదిరాజ్‌లను బీసీ (డీ) నుంచి బీసీ (ఏ)లోకి మార్చాలని కోరారు. చెరువులు, కుంటలపై ముదిరాజులు, బెస్తలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ చట్టం చేయాలన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు గజ్జెల భిక్షపతి, మండల నాయకుడు బండి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఫొటో, వీడియో గ్రాఫర్ల జిల్లా కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన ఫొటో, వీడియో గ్రాఫర్స్ కమిటీ సభ్యులు

కామారెడ్డి, జూలై 19 : కామారెడ్డి జిల్లా ఫొటో, వీడియో గ్రాఫర్ల నూతన కమిటీని జిల్లా కేంద్రంలోని శుభం కన్వెన్షన్‌లో శుక్రవారం ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండ నవీన్ కుమార్, గౌరవ సలహాదారుడు కేదార్‌రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రభు, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సిరి రవి, మెదక్ జిల్లా అధ్యక్షుడు నర్సింహులు, ప్రధాన కార్యదర్శి ప్రభూగౌడ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఆసం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా హరాలే సురేశ్, కోశాధికారిగా గోగు భూపాల్‌రెడ్డిని ఎన్నుకున్నారు. కార్యక్రమం లో జిల్లాలోని ఫొటో, వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

## సౌత్ క్యాంపస్‌లో వైద్య శిబిరం

భిక్కనూరు, జూలై 19 : మండలంలోని సౌత్ క్యాంపస్‌లో ఉన్న బాలికల వసతి గృహంలో వైద్య శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేసినట్లు రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు విజయలక్ష్మి తెలిపారు. 91 మంది బాలికలకు వైద్య పరీక్షలు చేసినట్లు చెప్పారు. వీరిలో 37 మంది రక్త సంబంధిత పరీక్షలను టీ హబ్‌కు పంపినట్లు తెలిపారు. కార్యక్రమంలో సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ సుధాకర్‌గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, వార్డెన్లు సునీత, యాలాద్రి, ఏపీఆర్‌వో సరిత, కాంట్రాక్ట్ అధ్యాపకులు నారాయణ, రమాదేవి, బాలికల వసతి, గృహ కేర్ టేకర్ హారిక, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## తూము కట్టను ధ్వంసం చేసిన ముగ్గురిపై కేసు

ఎల్లారెడ్డి రూరల్, జూలై 19: తూము కట్టను ధ్వంసం చేసిన ముగ్గురిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డి ఎస్సై మహేశ్ తెలిపారు. నాగిరెడ్డిపేట మండలం తాటిచెట్టుగడ్డ తండాకు చెందిన గన్యానాయక్, రమేశ్‌నాయక్, దేవీసింగ్ కలిసి తమ పొలాల నుంచి ఇంటి వరకు పైప్‌లైన్ వేసేందుకు ఈనెల14వ తేదీన మాచాపూర్ గ్రామానికి చెందిన మల్లారెడ్డి చెరువు పక్కన ఉన్న తూము కట్టను పొక్లెయిన్ తవ్వారు. దీంతో చెరుకు ఆయకట్టు 75 ఎకరాలకు నీరు అందకుండా పోతుందని మాచాపూర్ రైతులు ఇరిగేషన్ డీఈఈకి వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై ఏఈ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మహేశ్ తెలిపారు.

## బాలుడిని పనిలో పెట్టుకున్న వ్యాపారిపై..

ఎల్లారెడ్డి రూరల్, జూలై 19: ఎల్లారెడ్డి పట్టణంలో కిరాణా వ్యాపారి పిన్నూరి రవీందర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేశ్ శుక్రవారం తెలిపారు. వ్యాపారి తన దుకాణంలో 13 ఏండ్ల బాలుడిని పనిలో పెట్టుకున్నాడని చెప్పారు. చైల్డ్ లేబర్ ఆఫీసర్ దావూద్ దుకాణాన్ని శుక్రవారం తనిఖీ చేసి బాలుడిని పనిలో పెట్టుకున్నట్లు గుర్తించారు. ఈ విషయమై అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుకాణాదారుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పీఆర్టీయూ(టీఎస్)లో పలువురి చేరిక



సభ్యత్వం తీసుకుంటున్న ఉపాధ్యాయులు

రామారెడ్డి, జూలై 19: పీఆర్టీయూ(టీఎస్) సభ్యత్వ నమోదు కొనసాగుతున్నది. మండలంలోని రెడ్డిపేట స్కూల్‌తండా ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్‌రావు శుక్రవారం పీఆర్టీయూ(టీఎస్) సభ్యత్వం తీసుకున్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ(టీఎస్) మండలాధ్యక్షుడు బాల్‌కిషన్, రాష్ట్ర బాధ్యులు సతీశ్, సుధారాణి, కలామొద్దీన్, గోవర్ధన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## కాలభైరవుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే

*మండల కేంద్రంలోని కాలభైరవ స్వామిని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.*

*- రామారెడ్డి, జూలై 19*

## కూలిన ట్రెజరీ కార్యాలయ పైకప్పు



ధ్వంసమైన పరికరాలు

మద్నూర్, జూలై 19: మద్నూర్‌లోని ట్రెజరీ కార్యాలయ పైకప్పు గురువారం రాత్రి కూలి సామగ్రి ధ్వంసం అయ్యింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కార్యాలయ భవనం పైకప్పు పూర్తిగా తడిసింది. దీంతో ఒక్కసారిగా కూలిపోవడంతో కంప్యూటర్‌తోపాటు పలు వస్తువులు పగిలిపోయాయి. ప్రతి సంవత్సరం వానకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని సిబ్బంది తెలిపారు. పైకప్పుకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

**జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్**





లింగంపేట వైద్యాధికారిణితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో చంద్రశేఖర్, వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న తహసీల్దార్, ఎంపీడీవో

లింగంపేట, జూలై 19: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి చంద్రశేఖర్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని వైద్యాధికారిణి హిమబిందుకు సూచించారు. పరిసరాల అపరిశుభ్రంతో దోమలు వృద్ధి చెంది మలేరియా, డయేరియా, ఫైలేరియా, డెంగీ వ్యాధులు వస్తున్నాయని తెలిపారు. మండలంలో విష జ్వరాలు అధికంగా వస్తున్నాయని, ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని, సర్వేలో లార్వా, జ్వరంతో బాధపడుతున్న వారి వివరాలను సేకరిస్తున్నట్లు మండల వైద్యాధికారి హిమబిందు డీఎంహెచ్‌వోకు వివరించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

***జ్వరంతో బాధపడుతున్న వారి వివరాలు సేకరించాలి..***

మండల కేంద్రంలోని ప్రతి ఇంటికీ తిరిగి జ్వరంతో బాధపడుతున్న వారి వివరాలు సేకరించాలని తహసీల్దార్ నరేందర్ స్థానిక వైద్య సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారి రాజుతో కలిసి తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో నరేశ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. లింగంపేట మండలంలో డెంగీ వ్యాధి వ్యాపిస్తుందన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని సూచించారు. ప్రైవేటు దవాఖానలను కూడా నిత్యం సందర్శించాలన్నారు. వైద్య సిబ్బంది సర్వే కోసం గ్రామాల్లో పర్యటిస్తున్న సమయంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సంఘాల అధ్యక్షుల సహకారం తీసుకోవాలని సూచించారు. పంచాయతీల నుంచి వైద్య సిబ్బందికి బ్లీచింగ్ పౌడర్ అందించాలని పలువురు ఏఎన్ఎంలు అధికారులను కోరగా.. పంచాయతీ కార్యదర్శుల నుంచి తీసుకోవాలని ఎంపీడీవో సూచించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి హిమబిందు, ఏపీఎం చామంతి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్‌కుమార్‌తోపాటు వైద్య సిబ్బంది, ఆయా గ్రామాల ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న పీపీకి సన్మానం

ఎల్లారెడ్డి రూరల్, జూలై 19: ఎల్లారెడ్డి మున్సిఫ్‌కోర్టులో తొమ్మిదేండ్లుగా ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేస్తున్న వీరయ్య ఖమ్మం జిల్లాకు బదిలీ అయ్యారు. దీంతో అతడిని ఎల్లారెడ్డి కోర్టు న్యాయమూర్తి గౌండ్ల హారిక ఆధ్వర్యంలో పూలమాల వేసి, శాలువా కప్పి శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో న్యాయవాదులు సతీశ్, పండరి, సాయిప్రకాశ్ దేశ్‌పాండే, నవీద్, నామశ్రీనివాస్, గోపాలరావ్, ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్, ఎస్సై బొజ్జ మహేశ్, ఎక్సైజ్ సీఐ షకీల్ అహ్మద్, ఎస్సై గంగాధర్‌తోపాటు కోర్టు కానిస్టేబుళ్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పీపీ వీరయ్యను సన్మానిస్తున్న న్యాయమూర్తి హారిక, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది


NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★ మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 1 లక్షకే 121 చ.గజాల ప్లాట్, 20 మొక్కలతో, ఎర్రచందనం, మహాగని. ఫ్రీ మెయింటెనెన్స్, 10 సం||లలో లక్షల ఆదాయం. Cont: 8500664291.
NT-325890

**OLD AGE HOME**

★ ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## చెరువు శిఖం భూమిని కాపాడాలని వినతి

ఎల్లారెడ్డి రూరల్, జూలై 19: కబ్జా అయిన సురాయిచెరువు శిఖం భూమిని కాపాడాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌కు హాజీపూర్ సడాక్‌తండా, కట్టకింది తండా రైతులు విజ్ఞప్తి చేశారు. రెండు తండాల రైతులు శుక్రవారం ఆయనను కలిసి మాట్లాడారు. కట్టకింది తండా శివారులో ఉన్న సురాయి చెరువుకు గతంలో 86 ఎకరాల శిఖం భూమి ఉండగా.. ప్రస్తుతం 40 ఎకరాలు మాత్రమే ఉన్నదన్నారు. మిగతా శిఖం భూమి కబ్జాకు గురైందని కలెక్టర్‌కు తెలిపారు. సర్వే చేయించి, కబ్జాలను తొలగించి, హద్దులు ఏర్పాటుచేయాలని వారు కోరారు. స్పందించిన కలెక్టర్ వెంటనే చెరువు భూమిని సర్వే చేయించి శిఖం భూమిలోని ఆక్రమణలను తొలగించి, హద్దులు ఏర్పాటుచేయాలని ఆర్డీవో ప్రభాకర్‌ను ఆదేశించారు.



కలెక్టర్ ఆశీష్‌సంగ్వాన్‌కు సమస్యను వివరిస్తున్న రైతులు



సమావేశంలో మాట్లాడుతున్న గాంధారి మండల ప్రత్యేకాధికారి భావయ్య

## పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

గాంధారి, జూలై 19: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల ప్రత్యేకాధికారి భావయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వానకాలం నేపథ్యంలో తాగునీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీవో రాజ్‌కిరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంటల వివరాలను నమోదు చేసుకోవాలి

గాంధారి, జూలై 19: వానకాలంలో రైతులు సాగు చేసిన పంటల వివరాలను నమోదు చేసుకోవాలని మండల వ్యసాయాధికారి నరేశ్ తెలిపారు. మండలంలోని సోమారం తండాలో చేపడుతున్న పంటల నమోదును ఆయన శుక్రవారం పరిశీలించారు. రైతులు సాగుచేస్తున్న మక్క, సోయా, పత్తి పంటలను పరిశీలించి, వాటిలో చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. ప్రతిరైతూ సాగుచేసిన పంటల వివరాలను తప్పకుండా నమోదు చేసుకోవాలని, పంట విక్రయానికి ఇబ్బంది ఉండదని సూచించారు. ఆయన వెంట ఏఈవో కరుణేశ్వర్, పలువురు రైతులు ఉన్నారు.



సోమారంతండా శివారులో మక్కను పరిశీలిస్తున్న ఏవో నరేశ్